మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం
11 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# ఆటుపోట్లను తట్టుకొని నిలిచిన వారే నిజమైన కమ్యూనిస్టులు.

- ఘనంగా టీవీఆర్ చంద్రం 'ఎగరేసిన ఎర్రజెండా' పుస్తకావిష్కరణ.

**భద్రాచలం సెప్టెంబర్ 10 మన మీ వార్త:** ఆటుపోట్లను తట్టుకొని కడవరకు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి నిలిచిన వారే నిజమైన కమ్యూనిస్టులని వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. భద్రాచలంలోని కేకే ఫంక్షన్ హాల్‌లో అమరజీవి టీవీఆర్ చంద్రం జీవిత చరిత్ర ఆధారంగా ఆయన కుమారుడు జగన్ రచించిన 'ఎగరేసిన ఎర్రజెండా' పుస్తకాన్ని గురువారం ఘనంగా ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా బి.వెంకట్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీల చీలిక అనంతరం టీవీఆర్ చంద్రం సీపీఐ(ఎం) పక్షాన నిబద్ధతతో నిలిచారని, భద్రాచలం నియోజకవర్గం లో పార్టీ తొలి శాఖ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా చివరి వరకు ఎర్రజెండాను వీడలేదన్నారు. అమరవీరుల, ఉద్యమ నాయకుల జీవిత చరిత్రలను పుస్తకాల రూపంలో నేటితరానికి అందించడం అభినందనీయమన్నారు.

మార్క్సిస్టు అమరవీరుల చరిత్ర దాచేస్తే దాగదు

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ.. ఆదివాసీ, బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాలను, ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల చరిత్ర దాచేస్తే దాగని సత్యమన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో బండారు చంద్రరావు, టీవీఆర్ చంద్రం, ఎలమంచి సీతారామయ్య, బీఎస్ రామయ్యలు పార్టీ నిర్మాణానికి నాలుగు స్తంభాలుగా నిలిచారని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తితో మతోన్మాద, సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

త్యాగాలతోనే కమ్యూనిస్టుల జీవితం పరిపూర్ణం

సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు అంటేనే త్యాగానికి ప్రతిరూపమన్నారు. పార్టీ సిద్ధాంతానికి, నిర్ణయాలకు కట్టుబడి టీవీఆర్ చంద్రం నిస్వార్థ జీవితాన్ని గడిపారని, అందుకే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. వ్యక్తిగత ఆస్తులు కూడబెట్టకపోయినా, పార్టీ కోసం నిలిచిన కార్యకర్తలే ఆయన సంపాదించిన వెలకట్టలేని ఆస్తి అని పేర్కొన్నారు.

సమాజాభివృద్ధికి కమ్యూనిస్టులే కృషి చేశారు

సీపీఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధిలో కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమన్నారు. టీవీఆర్ చంద్రం నియోజకవర్గంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. వామపక్షాలు ఐక్యంగా ఎన్నో విజయాలు సాధించాయని, అమరవీరుల స్ఫూర్తితో వామపక్ష ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఎలమంచి రవికుమార్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిటూరు వెంకట్రావు తదితరులు మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల కోసం కమ్యూనిస్టు



నాయకులు చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. సీనియర్ కమ్యూనిస్టు నాయకులు సింగు నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్, పోటు రంగారావు, ముర రమేష్, ఎంబీ నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, గడ్డం స్వామి తదితర నాయకులు, టీవీఆర్ చంద్రం కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్ల నాయి బ్రాహ్మణ సంఘ ఐక్యతకు బాటలు వేసిన మహనీయుడు ముక్కాల నరసింహారావు.




- నాయి బ్రాహ్మణ సంఘానికి ఆయన సేవలు చిరస్మరణీయం.

**చర్ల సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండల నాయి బ్రాహ్మణ సంఘ సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులు, సంఘ ఐక్యత కోసం నిరంతరం కృషి చేసిన ముక్కాల నరసింహారావు 13వ వర్ధంతి సందర్భంగా మండల నాయి బ్రాహ్మణ సంఘం తరఫున జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ముక్కాల నరసింహారావు నాయి బ్రాహ్మణ సంఘాన్ని, కులాన్ని ఒకే తాటిపై నడిపించేందుకు విశేషంగా కృషి చేశారని మండల కమిటీ సభ్యులు గుర్తుచేశారు. సంఘానికి ఏ కార్యక్రమం వచ్చినా "నేనున్నానంటూ" ముందుండి తన సహాయ సహకారాలను అందిస్తూ, ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు నడిపించేవారని తెలిపారు. సంఘ అభివృద్ధి, ఐక్యత, కులవృత్తి పరిరక్షణ కోసం ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన లేని లోటు




నాయి బ్రాహ్మణ సంఘానికి తీరని లోటుగా మిగిలిపోయిందని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. నాయి బ్రాహ్మణ సంఘం పట్ల ముక్కాల నరసింహారావు చూపిన అంకితభావానికి సంఘం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని నాయి బ్రాహ్మణ తెలియజేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సంఘ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# చాకలి ఐలమ్మ ప్రజల కోసం పోరాడిన వీరనారి.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజల కోసం పోరాడి, అణగారిన ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో అన్యాయానికి, దోపిడీకి, భూస్వాముల పెత్తనానికి వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా నిలబడ్డారు. సాధారణ కుటుంబానికి చెందిన మహిళ అయినప్పటికీ, అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా ఎదిరించే సాహసం ఐలమ్మ చూపించారు. తన భూమి, తన హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం కేవలం తన కుటుంబం కోసం మాత్రమే కాదు---అణగారిన ప్రజలందరికీ ధైర్యాన్ని ఇచ్చింది.

ఆ కాలంలో భూస్వాములు, దొరల పెత్తనం కారణంగా పేద రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. తమ



హక్కుల కోసం మాట్లాడే అవకాశం కూడా చాలామందికి ఉండేది కాదు. అలాంటి పరిస్థితుల్లో అన్యాయాన్ని భరించేది లేదు" అనే ధైర్యంతో ఐలమ్మ పోరాట బాట పట్టారు. ఆమెపై ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు వచ్చినా వెనక్కి తగ్గలేదు. తనకు ఎదురైన కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజల హక్కుల కోసం నిలబడింది. ఆమె పోరాటం తెలంగాణలోని పేదలు, రైతులు మరియు అణగారిన వర్గాల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపింది. చాకలి ఐలమ్మ జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది---అన్యాయం ఎంత పెద్దదైనా, ధైర్యంగా ఎదురిస్తే మార్పు తీసుకురావచ్చు. హక్కుల కోసం పోరాడే స్ఫూర్తి, ధైర్యం, ఆత్మగౌరవం ఆమె జీవితంలో మనకు కనిపిస్తాయి. తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు ఒక వీరనారి పేరుగా నిలిచిపోయింది. ఆమె పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం. ప్రజల కోసం ఆమె చేసిన త్యాగాలను, ధైర్యాన్ని ఎప్పటికీ మరువలేం. వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు ఆమె పోరాటం చిరస్మరణీయం... ఆమె స్ఫూర్తి అజరామరం

మీ గోవిందరావు కొడాలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
నేలకొండపల్లి మండలం.

## డ్రిప్ ఇరిగేషన్ పంటల సాగు పై దృష్టి సారించాలి.

- ఉద్యానవన పాలేరు డివిజన్ అధికారిణి అపర్ణ.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ఆర్ సి:** డ్రిప్ ఇరిగేషన్ పంటల సాగు పై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉద్యానవన పాలేరు డివిజన్ అధికారిణి అపర్ణ సూచించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక లో గురువారం ఆత్మా ఆధ్వర్యంలో అవగాహన మరియు శిక్షణ ను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఉద్యానవన పంటల పై రైతులకు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో నీటి తక్కువ వినియోగం పంటలను సాగు చేయాలని సూచించారు.పంటల సాగులో మెళుకువలు, చీడపీడల నివారణ చర్యలు,అధిక దిగుబడులు సాదించేందుకు సూచనలు పాటించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వైపు ముందుకు సాగాలని సూచించారు.ప్రస్తుత. పరిస్థితులలో పప్పు దినుసులు సాగు చేయాలని అన్నారు. ఉద్యానవన శాఖలో అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్పామ్, కూరగాయాల సాగు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. పలు అంశాల పై అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ,ఏఈవో లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో కొల్లు కాంతయ్య దశదిన కర్మకు హాజరైన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు.



**నేలకొండపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు గారి మామగారు కొల్లు కాంతయ్య గారు ఇటీవల మరణించగా దశదిన కర్మ కోదాడ లో జరిగింది. ఆయన దశదిన కర్మకు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు హాజరై కాంతయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎనికె జానకిరామయ్య, నంబూరి రామారావు, మన్నె నగేష్, నల్లాని మల్లికార్జున్, కోలేటి అశోక్, దుద్దేలపవన్, కట్టెకొల నాగేశ్వరరావు, జంగం లక్ష్మీ నారాయణ, కొమ్మినేని విజయ్, మీసా ముత్తయ్య, పల్లెబోయిన లక్ష్మీ నారాయణ, బైరు లక్ష్మీ నారాయణ, గరిడేపల్లి రామారావు, ఎర్రబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నృత్య పోటీల్లో నారాయణ పాఠశాల విద్యార్థినుల ప్రతిభ.

**ఖమ్మం సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** హైదరాబాద్‌లోని సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 12వ జాతీయ నృత్య ఛాంపియన్‌షిప్ 2026లో నారాయణ స్కూల్ ఖమ్మం విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ పోటీలలో వద్దె భవిష్య నందన మరియు పొదిల భువన విద్యార్థినులు జూనియర్స్ భరతనాట్యం గ్రూప్ విభాగంలో పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచారు.వారి నృత్య నైపుణ్యం, సమన్వయం, అభినయం న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థినుల ఈ ఘన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పొదిల ఇందిరా ప్రియదర్శిని రాంబాబు, వద్దె సుజాత, హరీష్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.



## ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వం కలిసిన ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రెంట్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఇంగువ రామకృష్ణ.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో అల్ ఇండియ బ్రాహ్మణ ఫ్రంట్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇంగువ రామకృష్ణ మర్యాద పూర్వకముగా నేలకొండపల్లి ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిని కలసి శాలువ తో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేయటము జరిగినది ఇట్టి కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్ష కార్యదర్శుల పాగర్తి సుధాకర్, పురాణం దివాకర్, గోవిందరావు, సురేపల్లి సుధాకర్ గోపి, ప్రవీణ్, జనసేన నాయకులు నాగరాజు బాజ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కామేపల్లి లో వైభవంగా చండీ హోమం.

**కామేపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి లోని గురు మందిరంలో గురువారం రాత్రి చండీ హోమం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగింది. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గురు హరిహర క్షేత్రం అవరోధాలు లేకుండా నిర్మాణ పనులు జరగాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుతూ తలపెట్టిన చండీ హోమం ఘనంగా జరిగింది.బలగం భార్గవ శర్మ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,అర్చకులు సాయికుమార్,నరసింహ శర్మ,కేసాని శేషారావు, రఘుకుమార్,బండి శ్రీనివాస్, కేశ గాని నాగయ్య, గుగ్గిళ్ళ రవి, దమ్మాలపాటి శివాజీ, కోటగిరి రాము, స్థానిక భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.



## చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్‌ను కలిసిన సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు.



**సత్తుపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త టౌన్ రిపోర్టర్:** కొత్తగూడెం కొత్తగూడెంలోని మెయిన్ హాస్పిటల్‌లో చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్‌ను సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా సత్తుపల్లి ఏరియా నుంచి దాదాపు 20 శాతం బొగ్గు ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. సత్తుపల్లి ఏరియా 12వ ఏరియాగా ఆవిర్భవించిన నేపథ్యంలో కార్మికులు, అధికారులు, వారి కుటుంబాల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని సత్తుపల్లిలో ఏరియా హాస్పిటల్ నిర్మించాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్‌ను విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రస్తుతం సత్తుపల్లిలో ఉన్న డిస్పెన్సరీలో కేవలం రెండు పడకలు మాత్రమే ఉన్నాయని, పెరుగుతున్న వైద్య అవసరాలకు అనుగుణంగా అదనపు పడకలను ఏర్పాటు చేయాలని కోరారు. డిస్పెన్సరీలో సిబ్బంది కొరత, అవసరమైన వైద్య పరికరాల సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.గతంలో సత్తుపల్లికి మహిళా డాక్టర్‌ను నియమించాలని ఐఎన్‌టీయూసీ తరఫున వినతిపత్రం అందజేసిన వెంటనే కేవలం 15 రోజుల్లో మహిళా డాక్టర్‌ను నియమించినందుకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్‌కు కోటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ.. ఐఎన్‌టీయూసీ నాయకులు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, ఫిట్ సెక్రటరీ షణ్ముఖ చారి, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.


## కార్మిక వ్యతిరేక చట్టాలను విద్యుత్ బిల్లును ఎత్తివేయాలి.

- 28న జరుగు బహిరంగ సభను విజయవంతం చేయండి.
- ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్.




**కారేపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** కార్మికుల హక్కులను కాలరాచే నాలుగు చట్టాలను కేంద్రం తక్షణమే ఎత్తివేయడంతోపాటు విద్యుత్ బిల్లును ఉపసంహరించాలని ఏఐకేఎంఎస్ కార్యదర్శి వై ప్రకాష్ డిమాండ్ చేశారు.ఈనెల 28న ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభ 29 ,30 తేదీలలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల వాల్ పోస్టర్లను మండలం మాదారం గ్రామంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల మూలంగా నేడు దేశంలో రైతాంగం పరిస్థితి తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు 2022 వరకు రైతుల యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేసి రైతును రాజు చేస్తానన్న ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలు తుంగలో  తొక్కి వేసినారని విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన రైతు కార్మిక వ్యతిరేకమూడు నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడులను విద్యుత్ బిల్లునుఎత్తివేయాలని లక్షలాదిమందితో ఢిల్లీ సరిహద్దులలో 750 మంది అమరులైన ఫలితంగా మోడీ ప్రభుత్వం దిగివచ్చి వాటిని రద్దు చేస్తానని అన్నట్లు తెలిపారు. రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధర స్వామినాథన్ సిఫారస్ లను కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తానని ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చి వాటిని అమలు చేయకుండా రైతాంగానికి తీవ్ర ద్రోహం చేసినారని విమర్శించారు వీటన్నిటికీ వ్యతిరేకంగా రైతు కూలీలను ఐక్యం చేసి రైతాంగ పోరాటాలను ముందుకు తీసుకుపోయే విధంగా ఈ మహాసభలలో భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని ముందుకు తీసుకు వెళుతుందని ఈనెల 28 ఖమ్మంలో జరిగే బహిరంగ సభను 29 30 తేదీలలో జరుగు మహాసభలను అన్ని వర్గాల ప్రజలు రైతులు కూలీలు కార్మికులు విద్యార్థి మేధావులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా మండల నాయకులు కోయిల శ్రీనివాస్ కావేటి నాగేశ్వరరావు గడ్డం వెంకన్న నరేష్ నరసింహారావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 15 బాక్సుల సిరం జీస్ వితరణ.



**కారేపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** మండల కేంద్రమైన కారేపల్లి లో గల సింగరేణి ప్రాథమిక ఆరోగ్య శాఖకు సింగరేణి మండల మెడికల్ అసోసియేషన్ తరుపున 15 బాక్సుల సిరంజీస్ నీ వితరణగా గురువారం అసోసియేషన్ సభ్యులు అందజేశారు. స్థానిక ప్రజల అవసరాల నిమిత్తం తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో నిత్యం రోగులకు వాడేందుకు సిరంజీలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వైద్యాధికారి సూచన మేరకు ఈ సిరంజీల బాక్సులను అందజేసినట్లు తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి సిరంజిల బాక్స్ లను అందజేసిన కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులకు వైద్యాధికారి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల ప్రెసిడెంట్ ఓరుగంటి రంగనాథ్, వైస్ ప్రెసిడెంట్ అనంతోజు వెంకటాచారి, సలహాదారులు సూర్యదేవర వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకట్, డాక్టర్ శ్రీను, రాము, చీమలపాడు బాజ, మళ్ళాయి గూడెం మాదారం గాదెపాడు మాణిక్యారం భాగ్యనగర్ తండా మిగతా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీ పార్టీల దళిత వ్యతిరేక చర్యలను అరికట్టాలి.





-జిల్లా,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల్లు నూతి సత్యనారాయణ గౌడ్, దీపక్ చౌదరి.
- అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ, పాలాభిషేకం, జిల్లా కాంగ్రెస్ పిలుపు.

**ఖమ్మం సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** బీఆర్ఎస్, బీజేపీ పార్టీల దళిత వ్యతిరేక చర్యలను అరికట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొన్న ప్రదేశాన్ని బీజేపీ, మనువాద నాయకులు శుద్ధి చేసిన దాష్టీకం మరువక ముందే, అసెంబ్లీ ప్రారంభం రోజున బీఆర్ఎస్ పార్టీ శాసనమండలి సభ్యుడు తాతా మధు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, అనంతరం ఎర్రవల్లిలో దళిత నాయకులు నిరసన తెలిపిన రోడ్లను బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దారుణమన్నారు.ఈ దళిత వ్యతిరేక చర్యలను నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి జెడ్పీ సెంటర్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, విప్లవ కుమార్, తూములూరి లక్ష్మీ నరసింహారావు,మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టె రాజశేఖర్, దామా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# బ్యాండ్ కళాకారులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి.






- గుమ్మడి రాజు నాగరాజు రాష్ట్ర కార్యదర్శి.

**ఖమ్మం సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ బ్రాండ్ వాయిద్య కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా సదస్సు ఎంబి గార్డెన్లో ఎస్.కె జానీ అధ్యక్షతన జరిగింది. సదస్సు కంటే ముందు కాలువొడ్డు నుండి ఎంబి గార్డెన్ వరకు బ్యాండ్ వాయిద్య కాలమేళాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు మాట్లాడుతూ బ్యాండ్ కళాకారులకు సాంస్కృతిక శాఖ నుండి న్యాయం జరగట్లేదని కనుకనే బ్యాండ్ బ్యాండ్ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి బ్యాండ్ యూనిట్ కి ఐదు లక్షల రుణం మంజూరు చేయాలన్నారు. ప్రమాదాల్లో మరణించిన వారిని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అలాంటి వారికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలి అని వారి కుటుంబంలో ఉన్నవారికి పింఛన్ ఇవ్వాలి కళాకారులకు ఐడెంటి కార్డులు ఇవ్వాలి.50 ఏళ్లు పైబడ్డ వారికి కళాకారుల పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 15 నెలల కాలంలో సాంస్కృతిక శాఖ నుండి బ్యాండ్ కళాకారులకు ఎలాంటి ఉపయోగ లేదని కనుకనే బ్యాండ్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి దానికి 1000 కోట్లు కేటాయిస్తే బ్యాండ్ కళాకారుల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. ఈ జిల్లాలో ఉండే ముగ్గురు మంత్రులు పేద బ్యాండ్ కళాకారుల సమస్యల్ని పట్టించుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని ఈ సదస్సు ద్వారా కోరుతున్నాం అని రాష్ట్ర అధ్యక్షులు చాంద్ పాషా మాట్లాడుతూ బ్యాండ్ కళాకారుల ఐక్యత సాధించాలని ఐక్య ఉద్యమాలు పోరాటాలు చేసుకుని మన సమస్యల్ని మనమే పరిష్కరించుకోవాలని మనకోసం ఏ రాజకీయ పార్టీ ముందుకు రాదు ఓటు బ్యాంకుగా లేవు చిన్న చిన్న కులాలకు ఇచ్చిన విలువ కూడా బ్యాండ్ కళాకారులకు ఇవ్వడం లేదని అన్నారు.వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ ఎర్ర శ్రీనివాస్  మాట్లాడుతూ ఏ సమస్య అయినా పోరాడనిది పరిష్కారం కాదు ఈరోజు వృత్తి కులాలలో ఉండే అన్ని సంఘాలు పోరాడే హక్కులు సాధించుకున్నాయి. కనుక బ్యాండ్ కళాకారులు ఐక్య కమిటీలు అన్ని మండల కమిటీలు వేసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దండగల శ్రీనివాస్, దండగల రాంబాబు, ఎస్.కె కాజా, ఎస్కే హుస్సేన్, జానీ, చిన్న మౌలాలి, మధు, మల్లికార్జున్, గోవిందరావు, డి.నాగరాజు, వెంకన్న, వెంకటేశ్వరరావు  తదితరులు పాల్గొన్నారు.

# విఖసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ లో నిర్వహించిన క్విజ్






- ఖమ్మం ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థిని అస్మా కౌసర్ ప్రథమ స్థానం.

**ఖమ్మం సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** విఖసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలో ఖమ్మం ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థిని అస్మా కౌసర్ ప్రథమ స్థానం లో నిలిచి కంప్యూటర్ లాప్టాప్ గెలుచుకుందని, గత సంవత్సరంలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో మేఘన మొదటి స్థానం గెలుచుకున్నారని, ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమం లో మేరా యువ భారత్ జిల్లా యూత్ అధికారి మద్దెల వెంకట రాంబాబు, మేరా యువ భారత్ అకౌంట్ అధికారి భాను చందర్, రాజనీతి శాస్త్రం అధ్యాపకురాలు అద్దేపల్లి చరిత్ర, పాత్రికేయులు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## పోషకాహారంపై అవగాహన కల్పించిన అంగన్‌వాడీ సిబ్బంది.



**సత్తుపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త అర్ సి:** పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా కల్లూరుగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్లూరుగూడెం సర్పంచ్ కొప్పుల వసంత వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ ఈ. గంగాజలం పాల్గొని పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన సమతుల ఆహారం, రోజువారీ ఆహారంలో చేర్చుకోవాల్సిన పోషక పదార్థాలు, పిల్లల ఎదుగుదలకు అవసరమైన ఆహారంపై అవగాహన కల్పించారు. ఇంట్లో అందుబాటులో ఉండే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలతో ఆరోగ్యకరమైన ఆహారం తయారు చేసుకోవచ్చని సూచించారు.కార్యక్రమంలో భాగంగా బాలామృతంతో ఆహార ప్రదర్శన నిర్వహించి, పిల్లలకు పోషకాహారం అందించే విధానాన్ని తల్లులకు ప్రత్యక్షంగా వివరించారు. అనంతరం పాల్గొన్న వారితో పోషణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివసాయి, హెచ్ఎం కే. ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్, సి.ఎఫ్.ఎల్. కౌన్సిలర్ ఎన్. నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు వీరవెంకమ్మ, రమాదేవి, ఆయా విజయలక్ష్మి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటపు తొలి వీరనారి చాకలి ఐలమ్మ, వర్ధంతిని ఘనంగా జరుపుకున్న బిజెపి నాయకులు.



**నేలకొండపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్లు తెలంగాణ సాయుధ పోరాటపు తొలి వీరనారి ఐలమ్మ 1895లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించింది 1985 సెప్టెంబర్ 10న అనారోగ్యంతో పాలకుర్తిలో మరణించింది సుమారుగా 41 సంవత్సరాలు కావస్తుంది విసునూరి గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో పాలకుర్తి గ్రామం ఉన్నది పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల నరసయ్యతో వివాహం జరిగింది. తర్వాత కాలంలో ఆమె వృత్తే ఇంటిపేరుగా మారింది ఆనాటి నుండే చాకలి ఐలమ్మగా పిలిచేవాళ్ళు. నేటికీ చాలామందికి చిట్యాల ఐలమ్మ కంటే చాకలి ఐలమ్మ గానే ప్రజల హృదయాలలో నిలిచింది. ఐలమ్మ జీవించే నాటికి తెలంగాణలో దేశ్ముకులు భూస్వాములు జమీందారులు జాగిర్దారులు పటేల్ పట్వారి వ్యవస్థ తోపాటు వారి దౌర్జన్యాలు దోపిడీలు గ్రామాలలో కొనసాగుతుండేవి తెలంగాణలోని నల్లగొండ వరంగల్ జిల్లాలో పెద్ద పెద్ద భూస్వాములు ఉన్నారు సూర్యాపేట ప్రాంతంలో ఎర్రబాడు ప్రాంత భూస్వామి జన్నారెడ్డి ప్రతాపరెడ్డికి సుమారుగా లక్షన్నర ఎకరాల భూమి ఉండేది జనగామ ప్రాంతంలో భూస్వామి ఇసునూరి దేశ్ముఖి రామచంద్రారెడ్డికి సుమారుగా 40,000 ఎకరాలు భూమి ఉండేది అనేక ప్రాంతాలలో ఊర్లకు ఊర్లు ఈ భూస్వాముల ఆధీనంలోనే చుట్టూ 30 గ్రామాలు ఉండేవి ఆ గ్రామాలలో ఒకటి పాలకుర్తి గ్రామం ఇక్కడే చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటపు తొలి వీరనారి గా మారింది పాలకుర్తి గ్రామం ఇసునూరి రామచంద్రారెడ్డి ఆధీనంలో ఉండేది గ్రామ ప్రజలు ఇసునూరు దేశ్ముఖ్ పాదాల కింద నలిగిపోతూ ఉండేవాళ్లు శిస్తుల పేరుతో ఎట్టిచాకిరితో దుర్మార్గంగా పాలించేవాడు ఆ కష్టకాలంలో ఉరుముల మెరుపులా ఆంధ్ర మహాసభ పేరుతో పాలకుర్తి గ్రామంలో అడుగుపెట్టారు భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వాన చకిలం యాదగిరిరావు ఆధ్వర్యంలో సంఘం కార్యకలాపాలు ప్రారంభించారు. ఆంధ్ర మహాసభ సంఘం ద్వారా ఐలమ్మ కుటుంబానికి పరిచయం ఏర్పడింది చాకలి ఐలమ్మ ద్వారా సంఘం కార్యకలాపాలు కొనసాగుతున్నవి ఈ క్రమంలోనే ఐలమ్మ ఆమె భర్త నరసయ్య కొడుకులు సోమయ్య లక్ష్మయ్య కూతుర్లు ఆంధ్ర మహాసభలో సభ్యత్వం తీసుకున్నారు. ఆంధ్ర మహాసభ ఉద్యమంలో ఐలమ్మ చురుకైన మహిళా కార్యకర్తగా, ధైర్యవంతురాలుగా కలగొలుపు మనిషిలా గ్రామ ప్రజలలో తలలో నాలుక లాగా ఉండేది. ఐలమ్మ కుటుంబానికి ఆంధ్ర మహాసభ పైన గురి కుదిరింది దీనితో పార్టీలో మమేకమైంది ఐలమ్మ ఉంటున్న ఇంట్లోనే ఒకపక్క సంఘం కార్యాలయానికి ఇచ్చింది పాలకుర్తి కేంద్రంగా సాగుతున్న పోరాటాలకు ఐలమ్మ ఇల్లే పోరాటాలకు కేంద్రంగా ఉండేది. దీనితో ఈ ప్రాంత భూస్వామిగా ఉన్న ఇసునూరి దేశ్ముఖ రామచంద్రారెడ్డికి కంట్లో కారం చల్లినట్లుగా ఉండేది ఆనాటి నుంచి ఐలమ్మ పై కోపం పెంచుకున్నాడు ఐలమ్మ పొలాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేశాడు పొలం నుండి పంటను కోయించుకొని వెళ్లటానికి పథకం వేశాడు ఆడ మగ నవకర్లను వందమందిని పంపించాడు తన భూమిని నిలబెట్టుకుందుకై ఐలమ్మ తీవ్రంగా పోరాడింది ఈ వార్త తెలుసుకున్న భీమ్ రెడ్డి నరసింహారెడ్డి చకిలం యాదగిరిరావు ఆధ్వర్యంలో సుమారుగా 28 మంది వాలంటీర్లు బయలుదేరారు ప్రాణాలకు తెగించి కర్రల చేత పట్టుకొని నినాదాలు ఇచ్చుకుంటూ వెళ్లి గుండాలపై దాడి చేశారు గుండాలు భయపడి బ్రతుకు జీవుడా అంటూ బొక్క బోర్ల పడుకుంటా పరిగెత్తారు వాలంటూర్లైన ఆంధ్ర మహాసభ కార్యకర్తలే దగ్గరుండి కోత కోసి ఐలమ్మ ఇంటికి పంటను పంపించారు దొర పోలీసులను ఐలమ్మ ఇంటికి పంపాడు వచ్చిన పోలీసులు ధాన్యాన్ని ముట్టుకోవడానికి సాహసించలేకపోయారు పైగా ఆ ప్రాంత నాయకులు భీమిరెడ్డి నరసింహారెడ్డి చకిలం యాదగిరిరావు కట్కూరి రామచంద్రారెడ్డి లపై కేసులు పెట్టి కాళ్లు చేతులు సంకెళ్ళవేసి బంధించి విసునూరి పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి చిత్రహింసలు పెట్టారు సభ్య సమాజం తలదించుకునేలాగా భీమ్ రెడ్డి నరసింహారెడ్డి నోట్లో పోలీసులు మూత్రం పోసి పైశాచికంగా ఆనందం పొందారు. ఐలమ్మ పంటను సంఘం వాళ్ళు ఇంటికి తెచ్చిన వార్త 40 గ్రామాలలో పాకింది ఈ సంఘటన ప్రజలకు ఎంతో ఉత్తేజాన్ని నమ్మకాన్ని కమ్యూనిస్టులపై కలిగించింది. చాకలి ఐలమ్మ తెలంగాణ నాగేటిచాలల్లో మొలకెత్తిన తొలి పోరాట తరం వీరనారి ఐలమ్మ ఇస్నూరి దొరల దౌర్జన్యాలను పెత్తనాలను దొరల గడిలోనే పాతరేసిన పోరాటాల పోలి కేక మన చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం ఆమె చూపిన తెగువ తెలంగాణలో నిప్పురవ్వలై మండే నై, ఆమె ఆత్మగౌరవంతో భూస్వాములకు వ్యతిరేకంగా సాగించిన పోరాట వారసత్వం మనకు ఆదర్శం కావాలి తెలంగాణ సాయుధ పోరాటపు తొలి తరానికి ఐలమ్మ చిహ్నం ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా ఆమె ఆశయాలను ఆ త్యాగాల వారసత్వాన్ని కొనసాగిద్దాం.

పొట్టి శ్రీరాములు సెంటర్లో బిజెపి పార్టీ మండల ఆధ్వర్యంలో జరిగే ఐలమ్మ వర్ధంతి సభలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరుతున్నాను.

# ఎండిపోతున్న పంటలను కాపాడండి రైతు సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు గొడవర్తి నాగేశ్వరరావు డిమాండ్.

**- మోటార్లకు 24 గంటల కరెంటు ఇవ్వాలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వి.రామిరెడ్డి డిమాండ్.**

**నేలకొండపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి విద్యుత్తు కార్యాలయం ముందు రోడ్డు మీద ఎండిపోతున్న పంటలను కాపాడాలని వ్యవసాయ మోటార్లకు రోజుకు 24 గంటల కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న రాస్తారోకోలో, రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కెవి రామిరెడ్డి మాట్లాడుతూ ఎలినినో ప్రభావం వలన వర్షాలు కురవని కారణంగా రైతులు సగం భూములలో మాత్రమే పంటలు వేశారని అరకొరగా వేసిన పంటలను కాపాడాల్సిన ప్రభుత్వం రైతులకు రోజుకి 6 గంటల నుంచి ఏ 8 గంటలు మాత్రమే త్రి ఫేస్ కరెంటు ఇస్తున్నారని దీనివలన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన పక్కనే ఉన్న మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో 24 గంటలు రైతులకి మోటార్లకి కరెంటు ఇస్తున్నారని నేలకొండపల్లి మండలంలో రైతులు ఏం పాపం చేశారని కరెంటు ఇవ్వటం లేదని అన్నారు. నేలకొండపల్లి మండలం పాలేరు నియోజకవర్గంలో ఉన్నదా? లేక పాకిస్తాన్ దేశంలో ఉన్నదా? మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మన పక్కనే ఉన్న కోదాడ నియోజకవర్గంలో సాగరు జలాలు అందిస్తున్నారని కానీ మనకి మాత్రం ఎక్కడా నీళ్లు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే మంత్రి గారు జోక్యం చేసుకొని, పాలేరు పాతకాలవ తో పాటు ఎన్ఎస్పీ కాలువలకి కూడా సాగర్ నీళ్ళు ఇచ్చి,వేసిన పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నిరసన తెలియజేస్తున్న రైతుల వద్దకు వచ్చిన విద్యుత్తు శాఖ ఏఈ గారికి రైతులు వినతి పత్రం అందించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి,పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విద్యుత్ సమస్యని పరిష్కరించే దానికి, పంటలను కాపాడే దానికికృషి చేస్తానని ఏఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎడ్ల తిరుపతిరావు, గోవిందరావు, వెంకన్న, నోముల పుల్లారావు, జోగుపర్తి వెంకయ్య, గొడవర్తి శ్రీనివాసరావు, తాటికొండ భాస్కరరావు, బెజవాడ నాగేశ్వరరావు, షేక్ నబి, రావెళ్ల అజయ్, కుమార్, పి నాగేశ్వరరావు, మల్లికార్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు.






# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రజకుల హక్కుల కోసం ఉద్యమిస్తాం.

**- రజకులపై దాడులు చేస్తే సహించేది లేదు: రాగల వెంకటరమణ.**

**చర్ల సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ రైతాంగ విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సభను గురువారం పాత చర్ల సెంటర్లో నిర్వహించి ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. చర్ల మండల రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాగల వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాగల వెంకటరమణ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమన్నారు. దేశంలోని 16 రాష్ట్రాల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చారని, తెలంగాణలో కూడా రజకులకు ఎస్సీ హోదా కల్పించేందుకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2009లో బిల్లు ప్రతిపాదించారని గుర్తుచేశారు. అయితే ఆయన మరణించడం తమ దురదృష్టకరమని అన్నారు. ప్రస్తుతం కూడా కొన్ని జిల్లాలు, గ్రామాల్లో రజకులు అణిచివేతకు గురవుతున్నారని, కొందరు నాయకులు వారిని నిర్బంధానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. రజకులపై ఇకపై దాడులు చేస్తే సహించబోమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కోటి ముత్యాలరావు, చర్ల మండల సీపీఐ (ఎంఎల్) మండల కార్యదర్శి సంతపురి సురేష్, చర్ల టీడీపీ సీనియర్ నాయకులు రాగల సుధాకర్, చర్ల మండల బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు గోరెంట్ల వెంకటేశ్వరరావు, అశోక నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు రాముల ఉమాదేవి, సంతపురి భాగ్యవతి, వాదం అనూష, రాముల తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఎనామి లిస్ట్ విచారణ.



**కారేపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** సర్ కార్యక్రమంలో భాగంగా సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ హీరలాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ స్టేషన్లో 35 ,36 3 ? ఎనామిలీస్ పై ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హియరింగ్ కార్యక్రమం నిర్వహించి పూర్తి, చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ హాజరై, కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ హియరింగ్ తేదీ ఉన్న ఓటర్లు వారం హాజరుకావాలనిలేనిచో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. సర్ సర్వే సందర్భంగా వచ్చిన అభ్యంతరాలపై ఎలక్షన్ కమీషన్ ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేసివాటి నివృత్తి కోసం బూత్ లవారిగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఎలక్షన్ కమీషన్ నోటీసులు అందుకున్న ఓటర్లు నోటీసులో తెల్పిన అభ్యంతరాలపై తగు పత్రాలుసమర్పించాల్సి ఉంటుంది. అన్నారు. అభ్యంతరాల పరిశీలన కార్యక్రమాని పరిశీలించిన పలు సూచనలు చేశారు. అర్హులైన ఓటరు పేరును ఎట్టి పరిస్థితిలోను తొలగింపుకు గురికావద్దన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు గ్రామసభకు వచ్చి తగు పత్రాలు సమర్పించేలా బీఎల్వో లు చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్ ఏంట్రా అనిల్ కుమార్ బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం రీజియన్ ఐఎన్టీయూసి విస్తృత స్థాయి సమావేశం.

**- గుర్తింపు సంఘం ఎన్నికల్లో 12 ఏరియాల్లో విజయం సాధించడమే లక్ష్యంజనక్ ప్రసాద్.**



**సత్తుపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త అర్ సి:** సింగరేణి ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం రీజియన్ పరిధిలోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు, సత్తుపల్లి ఏరియాల విస్తృత స్థాయి నాయకుల సమావేశం జరిగింది. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డా.బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, జట్టి శంకరరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు శేషారత్నం, కొత్తగూడెం రీజియన్ ఐదు ఏరియాలకు చెందిన సెంట్రల్ కమిటీ నాయకులు, వైస్ ప్రెసిడెంట్లు, బ్రాంచ్ సెక్రటరీలు, పిట్ సెక్రటరీలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏరియాల్లోని గనులకు సంబంధించిన సమస్యలు, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, చట్టసభల్లో కార్మిక సమస్యలపై గళం వినిపించేందుకు కార్మిక నాయకుల ప్రాతినిధ్యం అవసరమనే అంశాలను నాయకులు డా. జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం డా. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు యూనియన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల సంక్షేమం, యూనియన్ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా.బి. జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో 12 ఏరియాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన ఆరు ఏరియాల్లోనూ విజయం సాధించి, ప్రాతినిధ్య సంఘంగా ఏర్పడి కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నది ఐఎన్టీయూసీ అని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో కొత్తగూడెం రీజియన్‌లోని అన్ని ఏరియాల్లో విజయం సాధించామని రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో గెలిచిన వెంటనే కార్మికుల వయోపరిమితిని 35 నుంచి 40 ఏళ్లకు పెంచడం, కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం, కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం, నైని, తాడిచర్ల-2, మణుగూరు డీప్ సైడ్ మైన్ రావడం వంటి అంశాల్లో ఐఎన్టీయూసీ, ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. ఈసారి సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాల్లోనూ గెలుపు సాధించేందుకు యూనియన్ బలోపేత కమిటీల పునర్నిర్మాణం అవసరమని తెలిపారు.సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వ సహకారం పొందడం, మెడికల్ బోర్డు ఏర్పాటు , సొంత ఇంటి కలను నెరవేర్చడం, మారుపేర్ల మార్పు, నూతన గనుల ప్రారంభం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డా.జనక్ ప్రసాద్ అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించుకుంటూ, యూనియన్‌ను మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వికాస్ కుమార్ , రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు క్రాంతి కుమార్, మెహబూబ్, సెక్రటరీ అభిషేక్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు రజాక్, పీతాంబరం, కోటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, కృషం రాజు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి నాగప్రకాశ్, మహిళా నాయకులు లలితశ్రీ, లలితలక్ష్మి, నాగ హేమ రెడ్డి, స్వప్న రెడ్డి, సింధు, సెంట్రల్ నాయకులు నాగేశ్వర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా వర్ధంతి కార్యక్రమం.**



**దమ్మపేట సెప్టెంబర్ 10 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా చైతన్యానికి ప్రతీక, ధైర్యసాహసాలకు మారుపేరు అయిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నావరపు నాగేంద్ర పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నావరపు నాగేంద్ర మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ, పేదలు మరియు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యం, పట్టుదల, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు చాకలి ఐలమ్మ వంటి మహనీయుల జీవిత చరిత్రలు ఎంతో ప్రేరణనిస్తాయని ఆయన అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ ఐలమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ గారి సేవలను స్మరించుకుంటూ, ఆమె ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నావరపు నాగేంద్ర తెలిపారు.

## జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక డిమాండ్

**ములకలపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో హైద్రాబాద్ ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ



హాస్పిటల్ లో నర్సు గా పనిచేస్తూ కామాంధుడి చేతిలో కర్కశంగా బలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన మహిళ ఊకె శిరీష పెద్ద రోజు కార్యక్రమంలో పాల్గొని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకోవాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 5 ఎకరాల భూమి, కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలని జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక తరుపున జాతీయ అధ్యక్షులు కుర్సం నిరీక్షణరావు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సెక్రటరీ మడివి ఎలీషా, తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాక రమేష్ జాషువా, అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమరం యేసురత్నం, ములకలపల్లి మండల అధ్యక్షులు మడివి మోషే, దమ్మపేట కమిటీ సభ్యులు కోర్స జాన్ బాబు, జోసెఫ్, ఆదివాసీ నాయకులు సోయం సత్యనారాయణ, ఆరెం ప్రశాంత్, అడ్వకేట్ ఊకె రవి, రవీంద్రబాబు, మాజీ ఎంపీపీ లలిత, తాటి చిన్న వెంకటేశ్వర్లు, పద్దమ్ నగేష్, పూనం సూర్యచంద్రారావు, కుటుంబ సభ్యులు, తదితర ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## శిరీష కుటుంబానికి పెద్దకొడుకుగా నిలిచిన ఎమ్మెల్యే జారె.




**ములకలపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** శిరీష కుటుంబానికి అండగా నిలిచి సోదరుడికి ఉద్యోగం అందించి ఆమె జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపే బాధ్యత తీసుకున్న ఎమ్మెల్యే కన్నబిడ్డను కోల్పోయిన ఆ కుటుంబానికి రాజకీయ నాయకుడిగా కాదు ఓ పెద్దకొడుకుగా అండగా నిలిచారు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్‌లోని ప్రైమ్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తూ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి లిఊకే శిరీష కుటుంబానికి ఆమె మరణం నుంచి నేటి వరకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అండగా నిలుస్తూ వస్తున్నారు దశదిన కార్యక్రమాన్ని ఆమె స్వగ్రామం చౌటిగూడెంలో గురువారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆమె సోదరుడికి ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వయంగా అందజేశారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం ఇంటిస్థలం ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయించారు శిరీషను కోల్పోయిన కుటుంబానికి భవిష్యత్తుపై భరోసా ఉండాలనే ఉద్దేశంతో నిరంతరం కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతూ అండగా నిలిచారు. శిరీష మరణంతో ఆగిపోకూడదు ఆమె ఆశయం శిరీష మరణం ఒక కుటుంబానికే కాదు సమాజానికి తీరని లోటని అన్నారు. ఆమె కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని అయితే ఆ కుటుంబానికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. శిరీష ఈ లోకంలో లేకపోయినా ఆమె పేరు ఈ గ్రామంలో ఈ ప్రాంతంలో ఎప్పటికీ గుర్తుండి పోయేల చేయాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. శిరీషకు ఉన్న ఆకాంక్షలు ఆమెకు ఇష్టమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఆమె పేరు మీద చేపడతానని తెలిపారు. గ్రామస్తులకు చిరకాలం ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను రూపొందించి ప్రతి అభివృద్ధి పనిలో శిరీష జ్ఞాపకం కనిపించేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయంపై అలుపెరుగని పోరాటం.. చాకలి ఐలమ్మ.

**- ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం --- సీపీఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు.**





**చర్ల సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా గురువారం చర్ల మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ చర్ల మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడుతూ.. తెలంగాణలో భూస్వాములు, దొరల పెత్తనానికి, పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని అన్నారు. తన భూమి హక్కు కోసం ప్రారంభమైన ఆమె పోరాటం, అనంతరం నాటి నిరంకుశ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళగా కాకుండా పేదలు, మహిళలు, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని మచ్చా రామారావు అన్నారు. భయపెట్టినా, బెదిరించినా వెనక్కి తగ్గకుండా అన్యాయాన్ని ఎదిరించిన ఆమె ధైర్యం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ప్రస్తుత కాలంలోనూ పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు, ఐద్వా మండల కార్యదర్శి పొదుపుగంటి సమ్మక్క, నవీన్, వరదల వరలక్ష్మి, సూరమ్మ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సీఐటీయూ శ్రీ గణేష్ ఆటో యూనియన్ సీనియర్ నాయకులు జి. గురునాథం, దొంతు ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ధనసరి సంపత్, ఉప కార్యదర్శి చల్ల అశోక్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల సతీష్, జంజర్ల తులసిరాం, బన్నీ, పవన్, వాసు, సాయి, మున్నాఖాన్, పోతురాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ.. పేదలు, రైతులు, కార్మికులు, మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం.

**- సీపీఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 41వ వర్ధంతి వేడుకలు.**




**సత్తుపల్లి సెప్టెంబర్ 10మీ వార్త అర్ సి:** సత్తుపల్లి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల (చాకలి) ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను సీపీఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పూలమాల వేసి నివాళు లర్పించారు. సీపీఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. నాటి రజాకార్లు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని అన్నారు. రైతాంగాన్ని సమీకరించి, తమ భూముల్లో తాము సాగు చేసుకుని, సేద్య ఫలాలను తామే పొందాలనే హక్కు కోసం ఆమె పోరాటం సాగించారని తెలిపారు. భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ సాయుధ పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. చాకలి ఐలమ్మ వంటి వీరవనితల పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. నిజాం నిరంకుశ పాలన, దౌర్జన్యాలు పరాకాష్టకు చేరడంతోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉద్భవించిందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల త్యాగాలను వృథా కానివ్వబోమని, వారి ఆశయాల సాధన కోసం సీపీఎం నిరంతరం ప్రజా ఉద్యమాలను నిర్మిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలిక పోగు సర్వేశ్వరరావు సీపీఎం నాయకులు రావుల రాజబాబు, వెంకటేశ్వరరావు, మీరాజ్, రామకృష్ణ, జిలాని సిపిఎం మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శీలం కరుణ మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి మహిళా సంఘం నాయకులు నాగమణి ,రాణీ రుద్రమదేవి, భూలక్ష్మి తిరుమల ,సరోజినీ హేమలత, కృష్ణవేణి, భాస్కర్ చెరుకూరి శ్రీనివాస్,,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ, యూనిఫాం పంపిణి చేసిన సర్పంచ్.

**- సౌకర్యాల కల్పనకు సర్పంచ్ హామీ.**





**కారేపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** మండల కేంద్రంలోని సింగరేణి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూ, యూనిఫాం దుస్తులను సింగరేణిసర్పంచ్ మేదర వీరప్రతాప్ (టోనీ) గురువారం పంపిణి చేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం విద్యారులకు అందజేసిన దుస్తులను సర్పంచ్ అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని పాఠశాలలో సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల చదువుల విషయంలో పేద కుటుంబాలకు ఎలాంటి అర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, షూలు అందించటమే కాక అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పాఠశాలల అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ఎండీ.జాకీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

**- కామేపల్లి ఎంపీడీవో ధరావత్ సోంలాల్.**



**కామేపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ పిలుపు నిచ్చారు.కామేపల్లి మండల ప్రజా పరిషత్ కా ర్యాలయంలో గురువారం ఏఐడీ - జే ఆర్ సి సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై ని ర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసం గించారు.గ్రామాల్లో బాల్యవివాహాల నిర్మూలనకు పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకో వాలని కోరారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చే యాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఏ ఐ డి - జే ఆర్ సి సంస్థ సోషల్ మొబలైజర్ జర్పల రవీందర్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో గత మూడు




సంవత్సరాల నుండి బాల్య వివాహాల నిర్మూలన కొరకు సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు, కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు సారధ్యంలో కృషి చేస్తున్నట్లు వివరించారు. లక్ష్యసాధన కొరకు గ్రామస్థాయి నుంచి బలమైన వ్యవస్థ నిర్మాణం జిల్లా స్థాయి వరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ శాఖలతో సమర్థవంతమైన సమన్వ యం, బాలల హక్కుల పరిరక్షణ కొరకు విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో కూడా సమావేశం నిర్వ హించారు.ప్రచార సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి. శంకర్, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ భూములపై ఖమ్మంలో బీజేపీ సమరశంఖం.




- మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి.
- బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.
- కలెక్టరేట్ ధర్నా చౌక్ దగ్గర బిజెపి మహాధర్నా.
- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ.

**ఖమ్మం సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర రాజకీయ చర్చకు దారితీసిన 22ఏ నిషేధిత ఆస్తుల జాబితా వ్యవహారంపై ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ సమరశంఖం పూరించింది. దశాబ్దాలుగా తమ భూములను అనుభవిస్తున్నప్పటికీ 22ఏ జాబితాలో చేర్చడంతో వాటిని విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్ చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న రైతులు, పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తామని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ఖమ్మం కలెక్టరేట్ సమీపంలోని ధర్నాచౌక్‌లో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, 22ఏ బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ భూములకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ శాఖను పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమస్య పరిష్కారంలో చొరవ చూపడం లేదని ఆరోపిస్తూ ఆయన రాజీనామా చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పిల్లల పెళ్లిళ్లు, ఉన్నత విద్య, వైద్య చికిత్స వంటి అత్యవసర అవసరాలకు డబ్బు సమకూర్చుకోవడానికి సొంత భూమిని విక్రయించాలనుకున్నా 22ఏ నిషేధిత జాబితా అడ్డంకిగా మారుతోందని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి ఉన్నా దాన్ని అవసరమైన సమయంలో ఆస్తిగా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని, ఇలాంటి కుటుంబాల బాధలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. 22ఏ భూముల అంశం ప్రస్తుతం ఖమ్మానికి మాత్రమే పరిమితమైన సమస్యగా కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది. సెప్టెంబర్ 7న ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజే బీజేపీ ఎమ్మెల్యేలు 22ఏ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. ప్రభుత్వం మాత్రం ఈ అంశంపై చర్చకు సిద్ధంగా ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా 22ఏ వ్యవహారంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతో రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టులో ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా కూడా ఆయన ఈ అంశంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. 22ఏ నిషేధిత జాబితాలో ప్రైవేటు భూములు చేర్చడంపై తెలంగాణ హైకోర్టులోనూ పలు కేసులు విచారణకు వచ్చాయి. 2026లో వెలువడిన ఒక తీర్పులో, గతంలో తుది నిర్ణయాలు వెలువడిన భూములను కొత్త ఆధారాలు లేదా మోసం నిర్ధారణ లేకుండా మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం చట్టపరంగా సమర్థనీయం కాదని కోర్టు పేర్కొంది. కొన్ని సందర్భాల్లో ప్రైవేటు భూములను 22ఏలో చేర్చడంపై అధికారుల చర్యలను హైకోర్టు పరిశీలించింది. భూమి రిజిస్ట్రేషన్ నిలిచిపోవడం కేవలం ఒక రెవెన్యూ సమస్య కాదని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. రైతు కుటుంబానికి భూమి ప్రధాన ఆస్తి. అదే భూమిని అవసరమైన సమయంలో విక్రయించుకోలేకపోతే పిల్లల చదువులు, వివాహాలు, వైద్యం, వ్యవసాయ పెట్టుబడులు వంటి అవసరాలకు ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం కష్టమవుతుందని వారు అన్నారు. అందువల్ల 22ఏ జాబితాలో నిజంగా ప్రభుత్వ ప్రయోజనాలను రక్షించాల్సిన భూములను కొనసాగిస్తూనే, తప్పుగా లేదా అనవసరంగా చేర్చిన భూములను వేగంగా పరిశీలించి తొలగించాలని డిమాండ్ చేశారు. భూమి హక్కులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపడుతున్న భూ రికార్డుల పరిశీలన, భూ భారతి విధానాలు, రీసర్వే ప్రక్రియలు కూడా ఈ నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రెవెన్యూ శాఖ ఇప్పటికే 22ఏ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి ఉపశమనం కల్పించాలని అధికారులను ఆదేశించింది.

ఖమ్మం నుంచి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపు 22ఏ బాధితుల సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని నెల్లూరి కోటేశ్వరరావు ప్రకటించారు. ప్రభుత్వానికి బాధిత రైతుల ఆవేదన తెలియజేసేలా మహాధర్నాను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 22ఏ జాబితాపై వివాదం ముదురుతున్న నేపథ్యంలో ఖమ్మంలో బీజేపీ నిర్వహించిన ఈ ఆందోళనకు రాజకీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు, వరంగల్ ప్రభారి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, నల్గొండ ప్రభారి సన్నె ఉదయ్ ప్...

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం.

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి.

**ఖమ్మం సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:**

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గురువారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ ఎలగొండ స్వామి, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు జక్కుల వెంకటరమణ, తమ్మరపు బ్రహ్మం, మాచర్ల యెలాద్రి, కోడి లింగయ్య, నట్టు వెంకటేశ్వర్లు, కత్తి నెహ్రూగౌడ్, మునిగ కోటేశ్వరరావు, ఎల్లురి విజయ్ కుమార్, ఎస్ కే సయ్యద్ బాషా, వల్లపు సోమరాజు, అప్పారావు, ఉపేందర్, పడిగల కృష్ణవేణి, రమాదేవి, బాబురావు, సత్యనారాయణ, హనుమంతు రావు,



వెంకన్న, రమణ కుమార్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ సేవలను బలోపేతం చేయడంలో కుటుంబాలు, సమాజం చురుకైన భాగస్వామ్యం కావాలి.

- సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు జాతీయ పోషణ మాసం.
- జాతీయ పోషణ మాసం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:**

జిల్లాలో సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8, 2026 వరకు నెల రోజుల పాటు జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం మహిళా, శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోషణ మాసం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ 'మన అంగన్వాడీ -- మన బాధ్యత' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పోషణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, మహిళలకు మెరుగైన పోషకాహారం అందించడంతో పాటు పోషణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జాతీయ పోషణ మాసం సందర్భంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోషణ సేవలను బలోపేతం చేయడంలో కుటుంబాలు, సమాజం చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషణ సేవలు, సమతుల్య ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మన అంగన్వాడీ మన బాధ్యత' నినాదం తో ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని ప్రజలకు చేరువ చేస్తూ, పోషణ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు, మహిళా సంఘాలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం పెంచేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పోషణ, ఆరోగ్యం, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాల వివరాలను సమగ్రంగా నమోదు చేసి విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, సెర్ప్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పోషణ అభియాన్ డీసీ కె. బాబు, డీపీఏ శ్రీనివాస్, ఈవో, హబ్ కో ఆర్డినేటర్ సమీర్, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.




## పంచాయతీలలో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించండి.

- దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.
- పంచాయతీ సిబ్బందికి యూనిఫామ్, శానిటేషన్ కిట్లను సర్పంచులు, కార్యదర్శులు అందించాలి.
- పారిశుధ్యమే ప్రగతికి సోపానం.
- కామేపల్లి ఎంపీడీవో ధరావత్ సోంలాల్.




**కామేపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండల పరిధిలోని అన్ని పంచాయతీలు, గ్రామాలలో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలని ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎంపీవో వివిఎస్ శాస్త్రి గురువారం పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులను కోరారు. పంచాయతీ సిబ్బందికి యూనిఫామ్, శానిటేషన్ కిట్ల ను కూడా అందజేయాలని కోరారు. ఈ విషయం లో సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. పరిశుభ్రత, పచ్చదనం, క్లోరినేషన్, దోమల నివారణ తదితర పనులకు అవసరమైన పారలు, తట్టలు, గడ్డపారలు, చీపురు కట్టలు, పాగింగ్ మిషిన్లు, తైవాన్ పంపుసెట్లు, దోమల మందు, గడ్డి మందు, బ్లీచింగ్ పౌడర్, సున్నం ను పంచాయతీ సిబ్బం దికి అందించాలని, అట్టి కిట్లను ప్రతి పంచాయతీలో సిబ్బందికి విధిగా అందజేయాలని కోరారు. శానిటేషన్ సామాగ్రి ఉండటం వలన గ్రామాలలో శానిటేషన్ పనులు శరవేగంగా సాగుతాయని, పల్లెల్లో తద్వారా పరిశుభ్రత, పచ్చదనం, ప్రజా రోగ్యం, ప్రగతి నెలకొంటుందని వారు వెల్లడించారు.

## భూక్య నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి న కాంగ్రెస్ నాయకులు.

- లాలి మృతదేహానికి నివాళులు.
- బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి.



**కామేపల్లి సెప్టెంబర్ 10 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం నెమలిపురి తండా లో కాంగ్రెస్ నాయకులు భూక్య నాగేశ్వరావు మాతృమూర్తి లాలి (56) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాధ రెడ్డి గురువారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటాయని, ప్రభుత్వం ద్వారా వచ్చే బెనిఫిట్స్ ను అధికారులతో మాట్లాడి అదేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్య బలరాం నాయక్, మాజీ సర్పంచ్ భూక్య విజయ మోహన్, నాయకులు సురేష్ , సపావట్ పర్షియా నాయక్, పాలకవర్గ సభ్యులు సపవట్ వస్రం నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ద

## బౌద్ధ రాతి గుహలను సందర్శించిన జిల్లా టూరిజం నోడల్ అధికారిణి అనూష



**కొత్తగూడెం సెప్టెంబర్10 మన మీ వార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టూరిజం నోడల్ అధికారిణి అనూష లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం బౌద్ధ రాతి గుహలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటకుల రద్దీని పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, దీని ద్వారా స్థానిక గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని పెంచడంతో పాటు వివిధ సేవల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ విధానమని తెలిపారు. కారుకొండ బౌద్ధ గుహలు చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశమని, ఇక్కడికి వచ్చే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు, గైడ్ సేవలు, పార్కింగ్, త్రాగునీరు వంటి వసతులు కల్పించడం ద్వారా జీపీ ఆదాయం పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటి అభివృద్ధికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత**

**మహబూబ్ నగర్ :** సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు, బాధితులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవ సమితి కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఇందిర తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ గురించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సంవత్సరంలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాల త్ ను మహబూబ్నగర్ జిల్లా కోర్టు దేవరకద్ర కోర్టు జడ్చర్ల కోర్టు కలుపుకొని ఏడు బెంచీలు సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేశామన్నారు ఈ ఏడాది ఈ జాతీయాలోక్ ఆధాలత్ మూడవదని ఈ లోక్ అదాలత్ లో 4000 కేసులను గుర్తించామని ఇందులో ఇప్పటికే 200 కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగ్గ అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు బ్యాంకులకు సంబంధించిన ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. రాజీమార్గమే రాజ్య మార్గముగా ఈ జాతీయలో లోక్ ఆధాలత్ ను శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ లోక ఆధాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కోర్టు ఫీజులు తిరిగి వాళ్లకి వాపస్ ఇవ్వబడతాయని అన్నారు.

## తెలంగాణ సాధన ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ పాత్ర కీలకం

**నకిలీ జేఏసీల పట్ల అప్రమత్తంగా ఉండాలి: చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం**



**హైదరాబాద్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రైస్తవుల పక్షాన నిలిచి పోరాడిన ఏకైక సంస్థ 'తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ' మాత్రమేనని ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం చేశారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అప్పటి ప్రధాన జేఏసీ నేతలు ప్రొఫెసర్ కోదండరాం, శ్రీనివాస్ గౌడ్, దేవి వరప్రసాద్, అద్దంకి దయాకర్, మల్లెపల్లి లక్ష్మయ్య, స్వామి గౌడ్ తదితరులతో కలిసి క్రిస్టియన్ జేఏసీ చురుకైన పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి పది జిల్లాల్లో అనేక బహిరంగ సభలు, రాస్తారోకోలు, ధూంధాం వంటి ఉద్యమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర ఆవిర్భావం వరకు నిరంతరం పోరాడామని తెలిపారు. అయితే, ఉద్యమ చరిత్ర లేని కొందరు వ్యక్తులు ప్రస్తుతం కొత్తగా 'తెలంగాణ జేఏసీ' పేరిట తెరపైకి వస్తున్నారని, సమాజం వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. నాటి ఉద్యమంలో క్రిస్టియన్ల తరఫున నిలిచింది తమ సంస్థ ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసరి శ్యామ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల సారయ్య, చిలుకూరి రత్నరాజ్, ఖమ్మం ప్రసాద్, స్టీఫెన్, లుదియా పద్మతో పాటు కరీంనగర్ జిల్లా చైర్మన్ డి. జాన్, జాషువా, బి.ఎ. పాల్, ఉదయ్ కుమార్, సామ్యూల్ రాజ్, బాబన్న, జోసెఫ్ అబ్రహం, శైలేష్, జ్ఞానేందర్, రమేష్, ముప్పిడి వెంకటేష్, జి. భాను, విశాల్ కుమార్, సురేందర్, బాలరాజ్, నోవా, తదితరులు పాల్గొని ఉద్యమాన్ని ముందుండి నడిపించారని ఆయన పేర్కొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత**



**మహబూబ్ నగర్ :** సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు, బాధితులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవ సమితి కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఇందిర తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ గురించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సంవత్సరంలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాల త్ ను మహబూబ్నగర్ జిల్లా కోర్టు దేవరకద్ర కోర్టు జడ్చర్ల కోర్టు కలుపుకొని ఏడు బెంచీలు సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేశామన్నారు ఈ ఏడాది ఈ జాతీయాలోక్ ఆధాలత్ మూడవదని ఈ లోక్ అదాలత్ లో 4000 కేసులను గుర్తించామని ఇందులో ఇప్పటికే 200 కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగ్గ అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు బ్యాంకులకు సంబంధించిన ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. రాజీమార్గమే రాజ్య మార్గముగా ఈ జాతీయలో లోక్ ఆధాలత్ ను శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ లోక ఆధాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కోర్టు ఫీజులు తిరిగి వాళ్లకి వాపస్ ఇవ్వబడతాయని అన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆది భూమి చారిటబుల్ ట్రస్ట్ ఫిర్యాదు మేరకు వనపర్తి జిల్లాకు చెందిన 12 మంది వెట్టి చాకిరి పని చేస్తున్న గిరిజనులను మా ప్రత్యేక టీం రక్షించడం జరిగిందని ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత గా తెలిపారు.

## కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.





**భద్రాది కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో గురువారం సాయంత్రం కొత్తగూడెం సీఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి వాహనాల పత్రాలను పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సీఐ వాహనదారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సీఐ అండ్ ఎస్సై పోలీస్ బృందం కోరారు.

# నూతన ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్.

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఆధార్ సేవలు మరింత చేరువ.**

**- ఆన్లైన్లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం.**

**కొత్తగూడెం సెప్టెంబర్ 10 మన మీ వార్త:**





పట్టణంలోని పాత కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన సదుపాయాలు, ఆధార్ సేవల నిర్వహణకు ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, సాంకేతిక పరికరాలు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా ఎంతమందికి సేవలు అందించగల సామర్థ్యం ఉంది, ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఆధార్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు కొత్తగా ఆధార్ నమోదు చేయడం, ఆధార్లోని వివరాల సవరణ, చిరునామా మార్పు, మొబైల్ నంబర్ అనుసంధానం తదితర ఆధార్ సంబంధిత సేవలను అందించనున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా రోజుకు సుమారు 300 నుంచి 400 మంది వరకు ప్రజలకు ఆధార్ సేవలు అందించే సామర్థ్యం ఉందని తెలిపారు. దీంతో కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.ఆధార్ సేవలు పొందేందుకు ప్రజలకు ఆన్లైన్లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు ముందుగానే ఆన్లైన్లో అపాయింట్మెంట్ తీసుకుని నిర్ణీత సమయంలో ఆధార్ సేవా కేంద్రానికి రావడం ద్వారా తమ సమయాన్ని ఆదా చేసుకోవచ్చని సూచించారు. ఆన్లైన్ టోకెన్ బుకింగ్ కోసం యు ఐ డి ఏ ఐ అధికారిక అపాయింట్మెంట్ yîuÙ™dÕ{ÙqT https://appointments .uidai.gov.in/bookappointment.aspx ద్వారా వినియోగించు కోవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఆధార్ ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రంగా మారిందని, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్ తదితర అవసరాలకు ఆధార్ అవసరమవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. కొత్తగూడెంలో నూతన ఆధార్ సేవా కేంద్రం అందుబాటులోకి రావడం ద్వారా జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఆధార్ సేవల కోసం జిల్లా ప్రజలు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కొత్తగూడెంలోనే సేవలు పొందే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు . గతంలో ఆధార్కు సంబంధించిన వివిధ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం వల్ల ప్రజలకు ప్రయాణ సమయం, ఖర్చులు పెరిగేవని, ప్రస్తుతం స్థానికంగానే ఆధార్ సేవలు అందుబాటులోకి రావడంతో ఆ ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ఆధార్కు సంబంధించిన సేవల కోసం ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను క్రమబద్ధంగా, పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందస్తు టోకెన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులతో వచ్చే తల్లిదండ్రులు తదితరులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఆధార్ సేవల కోసం వచ్చే ప్రజలకు అవసరమైన పత్రాలు, సేవల విధానం తదితర అంశాలపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా అధికారిక ఆధార్ సేవా కేంద్రం ద్వారా సేవలను పొందాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర యు ఐ డి ఏ ఐ రీజినల్ కార్యాలయం, హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర, బీఎల్ ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ . రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం ఆధార్ సేవా కేంద్రం ఆపరేషనల్ మేనేజర్ వంశీ, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, ఈ –డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టీఎస్టీఎస్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం







**భూమి కోసం సాగిన సాయుధ పోరు అజరామరం**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం : వీరనారి చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, బిసి సంఘం జిల్లా నాయకులు నేరెళ్ల రమేష్ కొనియాడారు. చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో గురువారం సంస్మరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన మహత్తర రైతాంగ పోరాటంలో ఎర్రజెండా అండతో ఐలమ్మ చేసిన ప్రతిఘటన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఐలమ్మ తుపాకీ పట్టి నిజాం నిరంకుశ పాలనపై గర్జించారని గుర్తుచేశారు. దొరల గడీల అహంకారాన్ని మట్టికరిపించిన ఆమె తెగువ అపూర్వమని, పాలకుల దౌర్జన్యాలను ఎదిరించిన ఐలమ్మ ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భూక్యా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు కె రత్నకుమారి, రేసు ఎల్లయ్య, బోయిన విజయ్ కుమార్, దుర్గయ్య, నల్లా శ్రీనివాస్, కైసర్, గద్దం సతీష్, రాజు, సర్వేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేసే చర్యలు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్**

**లక్ష్మీదేవిపల్లిలోని కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై క్షేత్రస్థాయి పరిశీలన**



**భద్రాద్రి కొత్తగూడెం :** చుంచుపల్లిలో విజయ డెయిరీ కోసం ఇప్పటికే స్థలం కేటాయించినందున, ఆ స్థలంలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు లక్ష్మీదేవిపల్లిలోని ప్రస్తుత విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రం ఉన్న స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సి ఉన్నందున, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కేంద్రంలో ప్రతిరోజూ జరుగుతున్న పాల సేకరణ, శీతలీకరణ ప్రక్రియ, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, పరికరాల పనితీరు తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం పరిధిలో సుమారు 30 గ్రామాలకు చెందిన 400 మంది రైతులు పాల సేకరణకు అనుసంధానమై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 500 లీటర్ల వరకు పాలు సేకరిస్తుండగా, పాల ఉత్పత్తి అధికంగా ఉండే సీజన్లో రోజువారీ సేకరణ సుమారు 4,000 లీటర్ల వరకు పెరుగుతుందని వివరించారు. ఉదయం, సాయంత్రం నిర్ణీత సమయాల్లో పాలను సేకరించి ఖమ్మం డెయిరీకి తరలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ కేంద్రంలోని కూలింగ్ ట్యాంక్, స్టోరేజ్ వ్యవస్థ, కంప్రెసర్ తదితర పరికరాలను పరిశీలించారు. ప్రస్తుత భవనం, పరికరాల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అంశంపై అధికారులతో చర్చించారు. చుంచుపల్లిలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థలాన్ని గుర్తించి, విజయ డెయిరీ అధికారులకు సూచించినందున, కేంద్రం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. రైతులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, పాల సేకరణ మరియు శీతలీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాన్ని మార్చే సమయంలో పాల సేకరణకు ఎలాంటి అంతరాయం కలగకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన కేంద్రం అందుబాటులోకి వచ్చిన తర్వాత రైతులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, అదే సమయంలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు కూడా ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేసే పనులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ పరిశీలనలో లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, విజయ డెయిరీ మేనేజర్ సౌజన్య, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఖ

## గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి పరామర్శించిన నాగిరెడ్డి



**కూకట్పల్లి :** గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి మొన్న గజ్వేల్ నియోజకవర్గం లో బి.ఆర్.ఎస్ గుండాల చేతిలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెలుసుకున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి ముందుగా నిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ సత్య నారాయణని కలసి వారి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తూముకుంట నర్సారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవ రావు, చందిరి కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ ముదిరాజ్, మహేష్ లు పాల్గొన్నారు.